మన గ్రోమోర్ దుకాణంలో స్టాక్‌ను తనిఖీ చేస్తున్న కలెక్టర్

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

అర్వపల్లి, మే 28 : నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మన గ్రోమోర్ సెంటర్, ఎరువుల దుకాణాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువులు, నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచి, రైతులకు అందించాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. రైతులు ఏ రకమైన కంపెనీల పత్తి విత్తనాలపై ఆసక్తి చూపిస్తున్నారు అనే విషయాన్ని ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్‌రెడ్డి, ఆర్డీవో వేణు, మాధవరావు, ఎంపీడీవో గోపి, ఏఓ గణేష్ పాల్గొన్నారు.

ఫెర్టిలైజర్ దుకాణం తనిఖీ

నేరేడుచర్ల, మే 28 : వ్యవసాయ సీజన్ ప్రారంభమవుతున్నందున ఎరువుల దుకాణాల యజమానులు నకిలీ విత్తనాలు అమ్మినట్లయితే, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ సురగి సైదులు, ఎస్ఐ రవీందర్, ఏఓ జావిద్‌లు హెచ్చరించారు. బుధవారం పట్టణంలోని జయలక్ష్మీ ఫెర్టిలైజర్ దుకాణాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం దుకాణంలో ఎటువంటి విత్తన నిల్వలు లేవని, విత్తనాలకు సంబంధించిన స్టాక్ రిజిస్టర్‌లో అమ్మకాలు, కొనుగోలు నమోదు చేయాలన్నారు. రైతులందరూ లైసెన్స్ ఉన్న దుకాణాల్లోనే విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. నకిలీ విత్తనాలు అమ్మితే వారిపైన పీడీ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

ఆకస్మికంగా తనిఖీ

కోదాడ రూరల్, మే28: రైతులకు ఎరువులు, నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని మండల ప్రత్యేకాధికారి, ఆర్డీవో సూర్యనారాయణ అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఎరువులు, విత్తనాల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్లు, బిల్లు బుక్కులు, విత్తనాల సంచులను పరిశీలించి, రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించాలని సూచించారు. ఈ తనిఖీలో తహసీల్దార్ వాజిద్ అలీ, మండల వ్యవసాయాధికారి పాలెం రజిని, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే
పీడీయాక్ట్ కేసులు పెడుతాం : సీఐ రామకృష్ణారెడ్డి

మునగాల, మే 28: నకిలీ విత్తనాలు అమ్మే వారిపై పీడీయాక్ట్ కేసులు పెట్టి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ రామకృష్ణారెడ్డి విత్తన షాపుల డీలర్లను హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలోని విత్తన దుకాణాలను ఆయన పరిశీలించి మాట్లాడారు. మండలంలో ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్ముతున్నట్లయితే సమాచారాన్ని పోలీసులకు తెలిజేయాలని కోరారు. అనంతరం గోదాంలో ఉన్న పలురకాల వరి విత్తనాలు, స్టాక్ రిజిస్టర్లు, బిల్ బుక్కులు, లైసెన్స్ సర్టిఫికెట్లను పరిశీలించారు. ఆయన వెంట ఎస్ఐ ప్రవీణ్ కుమార్, ఏఓ రాజు, డీలర్లు చలసాని ప్రసాద్‌రావు, అన్నెం రామిరెడ్డి, యుగేంధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రిజర్వేషన్లు కల్పించకుంటే ఆమరణ నిరాహార దీక్ష
బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు పానుగోటి రంగ

మాట్లాడుతున్న పానుగోటి రంగ

మునగాల, మే 28: రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుంటే 1,000 మంది బీసీ నేతలతో కలిసి ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పానుగోటి రంగ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి భేషజాలకు పోకుండా న్యాయ నిపుణులు, బీసీ సంఘాలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి రిజర్వేషన్ల అమలు ప్రక్రియపై ముందుకెళ్లాలని కోరారు. పార్టీ పరంగా 42 శాతం రిజర్వేషన్లు అమలుచేయకుండా చట్టపరంగా బీసీల వాటా అమలుచేయాలని డిమాండ్ చేశారు. అవసరమైతే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపట్టి రాహుల్ గాంధీ దృష్టికి తీసుకుపోతామన్నారు. కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు సత్యనారాయణ, రాజబాబు, వెంకటేశ్వర్లు, వెంకన్న, నారాయణ, పరశురాములు, ముత్తయ్య పాల్గొన్నారు.

ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు

తిరుమలగిరి మే 28 : తిరుమలగిరి మండలంలో 20 వరకు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు భూమికి ఆనుకుని ప్రమాదకరంగా ఉన్నాయి. జంతువులు మేకలు, గొర్రెలు, పశువులు, వీటికి తాకి విద్యుత్ షాక్‌కు గురై చనిపోతున్నాయి. గత సంవత్సరం వానకాలంలో ఇలా భూమికి ఆనుకుని ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లను తాకి సుమారు 13 ఆవులు, గేదెలు మృతి చెందాయి. అయినా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వానకాలం కావటంతో భూమి తడిసి విద్యుత్ ఎర్త్ అయి ప్రమాదాలు జరిగే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. మూగ జీవాలు, మేత మేస్తూ భూమి దగ్గరగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లను తాకటంతో పశువులు, గేదెలు మృతి చెందుతున్నాయి. చిన్న, సన్నకారు రైతులు వేల రూపాయల అప్పు చేసి కొన్న అరక పశువులు మృతి చెందటంతో అనేక ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని చోట్ల విద్యుత్ స్తంభాలకు చెట్లకు తీగలు అల్లుకుని ప్రమాదకరంగా ఉన్నాయి . ప్రతి సంవత్సరం ఇలాగే పశువులు, గేదెలు మృతి చెందుతున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. వెంటనే విద్యుత్ అధికారులు తగు చర్యలు తీసుకుని విద్యుత్ ప్రమాదాలు నివారించాలని మండల రైతులు కోరుతున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED TEACHERS
Wanted Teachers: Devarakonda, Mathes, English, Social, Hindi, Science, Contact: 9603864518.

PLOT FOR SALE
★సాగర్ హైవే, విజయవాడ హైవేలలో తక్కువ ధరలో అపార్ట్‌మెంట్ ప్లాట్లు, Indp. ప్లాట్లు & ఓపెన్ ప్లాట్లు HMDA/DTCP అప్రూవల్ LRS గల ప్లాట్లు కలవు. 9603444402.
NT-331100

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
5% GST అదనం
సంప్రదించవలసిన చిరునామా:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ: 9182777625, 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777630 | చౌటుప్పల్: 9182777638

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

క్యామ మల్లేశ్ యాదవ్



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి క్యామ మల్లేశ్ యాదవ్

తుంగతుర్తి, మే 28: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందని బీఆర్ఎస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి క్యామ మల్లేశ్ యాదవ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామంలో మాట్లాడుతూ ప్రజాపాలనలో రాష్ట్ర మొత్తం అస్తవ్యస్తంగా మారిందని, 18 నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు మరమ్మతులు చేయడం మరచి కేసీఆర్‌పై అక్రమ కేసులు బనాయిస్తున్నదని, గత రెండు నెలల నుంచి రైతులు పండించిన వడ్లు కొనుగోలు చేయకపోగా, వడ్లు మొలకలు ఎత్తుతున్నాయని, ఎద్దు ఏడ్చిన వ్యవసాయం రైతు ఏడ్చిన రాష్ట్రం బాగుపడదని విమర్శించారు. కేసీఆర్ పదేండ్ల పాలనలో రాష్ట్రం అభివృద్ధిపథంలో నడిచిందని రైతాంగానికి కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీళ్లిచ్చి సస్యశామలం చేసిన ఘనత కేసీఆర్‌దే అన్నారు. రాజీవ్ యువ వికాసం పథకంలో సిబిల్ స్కోర్‌తో సంబంధం లేకుండా అర్హత కలిగిన వారికే ఇవ్వాలని, ఉమ్మడి జిల్లాలో ఇద్దరు మంత్రులు ఉన్నా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మారిందన్నారు. సీఎం, మంత్రులకు పరిపాలనపై అవగాహన లేదని, ఇందిరమ్మ ఇండ్లకు ఇందిరాగాంధీ పేరు పెట్టి అప్రతిష్టపాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలు, ఆరు గ్యారెంటీల్లో ఒక్క ఉచిత బస్సు పథకం తప్ప ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టే దమ్ము ప్రభుత్వానికి లేదని, ప్రజలు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య, నాయకులు గుండగాని రాములుగౌడ్, దుగ్యాల రవీందర్ రావు, తడకమళ్ల రవికుమార బొజ్జ సాయి, కిరణ్, తెడ్డు హరిబాబు, దూదిగాని లింగయ్య, దేశబోయిన హరీశ్, తాళ్లపల్లి యాకయ్య, సురేష్, చిట్టి, గోపగాని, వెంకన్న, బానోత్ భగవాన్ పాల్గొన్నారు.

బియ్యం అందజేత

హుజూర్‌నగర్ రూరల్,మే 28: గ్రాండ్ మాస్టర్ చోవాకోక్ సూయికి చెందిన ప్రాణిక్ హీలింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని ముగ్గురు ఒంటరి వృద్ధ మహిళలకు 75కేజీల బియ్యాన్ని బుధవారం పంపిణీ చేశారు. వృద్ధాప్యంలో నిరుపేద జీవనం సాగిస్తున్న వారికి ఫౌండేషన్ చేయూతనందించడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు రామకృష్ణ, రాజేశ్, అంజయ్య, వెంకటేశ్వర్లు, కనకారావు, సులువ శ్రీను ఉన్నారు.

బాధ్యతలు స్వీకరించిన ఏఎస్పీ రవీందర్‌రెడ్డి

సూర్యాపేటటౌన్, మే 28 : సూర్యాపేట జిల్లా పోలీసు అడ్మిన్ అదనపు ఎస్పీగా పని చేస్తున్న నాగేశ్వర్‌రావు బదిలీ అయిన విషయం తెలిసిందే. ఆయన స్థానంలో అదనపు అడ్మిన్ ఎస్పీగా రవీందర్‌రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఉత్తమ సేవలు అందించాలని ఎస్పీ నరసింహ సూచించారు. అనంతరం బదిలీపై వెళుతున్న అదనపు ఎస్పీ నాగేశ్వర్‌రావును ఘనంగా సన్మానించారు.

తహసీల్దార్‌గా అమీన్‌సింగ్

ఆత్మకూర్.ఎస్, మే 28 : ఆత్మకూర్.ఎస్ మండల తహసీల్దార్‌గా బుధవారం అమీన్ సింగ్ బాధ్యతలు స్వీకరించారు. మద్దిరాల మండల తహసీల్దార్‌గా పని చేసి బదిలీపై ఇక్కడికి రాగా.. ఇక్కడ పని చేసిన తహసీల్దార్ హరికిశోర్‌శర్మ నాగారం మండలానికి బదిలీపై వెళ్ళారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఘన స్వాగతం పలికారు.

రైతుల వద్దకే వ్యవసాయ శాస్త్రవేత్తలు

గరిడేపల్లి, మే 28: వికసిత్ కృషి సంకల్ప అభియాన్‌లో భాగంగా ప్రయోగశాల నుండి భూమికి నినాదంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఈనెల 29 నుంచి జూన్ 12వ తేదీ వరకు రైతుల వద్దకే వ్యవసాయ శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కేవీకే ఇన్‌చార్జి హెడ్ డి.నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా రోజుకు 3 గ్రామాల చొప్పున హైదరాబాద్ నుంచి ఐసీఏఆర్ శాస్త్రవేత్తలు, కేవీకే గడ్డిపల్లి శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు, విస్తరణ అధికారులు మూడు బృందాలుగా ఏర్పడి రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించి పంటల సాగు, భూసార పరీక్షలు, ఆధునిక వ్యవసాయంపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.

సొంత ఖర్చులతో సీసీ రోడ్డు ఏర్పాటు

గరిడేపల్లి, మే 28 : మండల పరిధిలోని కీతవారిగూడెంలో ఉన్న శ్రీసురమాంబికా సమేత కంఠమహేశ్వరస్వామి దేవాలయం ముందు భాగంలో పోలంపల్లి అరుణ జ్ఞాపకార్థం ఆనంద్‌బాబు విజయ కుమారులు వేణు, అరుణ్‌కుమార్, కూతురు హేమ సౌ జన్యంతో రూ.30వేలు వెచ్చించి సీసీరోడ్డు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ నర్సింగ్ సైదులు, వైస్‌చైర్మన్ పెండెం వీరస్వామి, రాంబాబు, బొల్లపల్లి సైదులు, నర్సింగ్ వెంకన్న, సోమయ్య, నరే ష్, గుండు వెంకన్న, గురవయ్య, నాగసైదులు, పిచ్చయ్య, వీరబాబు తదితరులున్నారు.

విద్యుత్ ఉద్యోగి సైదా మృతి

పాలకవీడు, మే 28: మండలంలోని బెట్టెగూడెం గ్రామ శివారులో ద్విచక్ర వాహనంపై నుంచి కిందపడి హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న విద్యుత్ ఉద్యోగి ఎస్‌కే సైదా బుధవారం మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు విలేకరులకు తెలిపారు. మంగళవారం బెట్టెగూడెం వద్ద బర్రె అడ్డురావడంతో అదుపుతప్పి కిందపడిపోగా తలకు తీవ్ర గాయాలయ్యాయి. మెరుగైన చిక్సిత కోసం హైదరాబాద్‌కు తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. గత 25 ఏండ్ల నుంచి జాన్‌పహాడ్ సబ్‌స్టేషన్‌లో ఆర్టిజన్‌గా విధులు నిర్వహిస్తూ ఆకస్మికంగా మృతి చెందడం పట్ల పలువురు విద్యుత్ అధికారులు, ఉద్యోగులు సైదా మృతిపట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

కరాటేతో ఆత్మరక్షణ, ధైర్య సాహసాలు అలవడుతాయి

- కరాటేలో రాణించి కోదాడకు పేరు తేవాలి..
- కరాటేలో రాణించేందుకు స్టూడెంట్ కోఫోఖాన్ కరాటే క్లబ్ చేస్తున్న కృషి అభినందనీయం : ట్రాఫిక్ ఎస్సై మల్లేశం
- కోదాడ కోఫోఖాన్ కరాటే క్లబ్ సమ్మర్ క్యాంపునకు భారీ స్పందన

సమ్మర్ క్యాంప్ ముగింపులో పాల్గొన్న క్రీడాకారులు

కోదాడటౌన్, మే 28 : కరాటే నేర్చుకుంటే ఆత్మరక్షణతో పాటు ధైర్యసాహసాలు, క్రమశిక్షణ అలవడుతాయని కోదాడ ట్రాఫిక్ ఎస్సై మల్లేశం అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని పెరిక హాస్టల్ భవన ఆవరణలో స్టూడెంట్ కోఫోఖాన్ కరాటే క్లబ్ కోదాడ ఆధ్వర్యంలో గత నెల రోజుల నుంచి నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్ ముగింపులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు మంచి పౌరులుగా ఎదిగేందుకు కరాటే దోహదపడుతుందన్నారు. కరాటే వల్ల శారీరక దృఢత్వంతోపాటు మానసిక బలం పెరుగుతాయన్నారు. కోదాడ విద్యార్థులు కరాటేలో రాణించి పేరు తేవాలన్నారు. కోదాడ విద్యార్థులు కరాటేలో రాణించేందుకు కోఫోఖాన్ కరాటే క్లబ్ నిర్వాహకులు మాధవీలత చేస్తున్న కృషిని అభినందించారు. అనంతరం సమ్మర్ క్యాంపు పూర్తి చేసుకున్న విద్యార్థినీ విద్యార్థులకు నిర్వహించిన బెల్ట్ గ్రేడింగ్ టెస్టులో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బెల్టులు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కోచ్ మాధవి, లత, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

దుండగులను కఠినంగా శిక్షించాలి

నిరసన వ్యక్తం చేస్తున్న లాయర్లు

తుంగతుర్తి, మే 28: అడ్వొకేట్ బానోత్ ప్రతాప్‌పై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని తుంగతుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అన్నెపర్తి జ్ఞానసుందర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో రోజురోజుకూ అడ్వొకేట్లపై పెరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని, అడ్వొకేట్ల రక్షణ కోసం ప్రత్యేక చట్టాలు తీసుకురావాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ నిరసనలో లాయర్లు, కుమార స్వామి, బానోత్ రాజా, రామ్, మల్లెపాక రవీందర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు బావిలో పడిన ట్రాక్టర్.. డ్రైవర్ మృతి

ఆత్మకూర్.ఎస్, మే 28: ప్రమాదవశాత్తు బావిలో ట్రాక్టర్ పడడంతో డ్రైవర్ మరణించిన ఘటన మండల పరిధిలోని బోరింగ్‌తండాలో చోటు చేసుకున్నది. మండల పరిధిలోని బోరింగ్‌తండాకు చెందిన గుగులోత్ రమేష్(38) నూతనకల్ మండలం గుండ్ల సింగారానికి చెందిన బండారు శ్రీను వద్ద ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. బుధవారం ఉదయం ఆరుగురు కూలీలతో రామన్నగూడె శివారులోని బొగ్గు బట్టీకి కలప కొట్టి, లోడ్ చేసేందుకు ట్రాక్టర్‌ను పార్క్ చేసే క్రమంలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్‌సహా బొర్రాజు మల్లయ్యకు చెందిన వ్యవసాయ బావిలో పడిపోయి రమేశ్ అక్కడికక్కడే చనిపోయాడు. కూలీలు గ్రామస్తులకు సమాచారం ఇవ్వగా గ్రామస్తులు ఘటనాస్థలానికి చేరుకుని సూర్యాపేట నుంచి ఫైర్ సిబ్బంది సహాయంతో రెండు మోటర్లతో బావిలోని నీటిని తీయించి క్రేన్, జేసీబీ సహాయంతో రమేష్ మృతదేహాన్ని, ట్రాక్టర్‌ను బయటకు తీయించారు. శవాన్ని పోస్టుమార్టం కోసం సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుని భార్య మాధవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఏఎస్ఐ పి.జానకిరాములు తెలిపారు.

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు
మండల ప్రత్యేక అధికారి శంకర్

పాలకవీడులో ఎరువుల దుకాణంలో తనిఖీ చేస్తున్న మండల ప్రత్యేక అధికారి శంకర్

పాలకవీడు మే 28: నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని మండల ప్రత్యేక అధికారి శంకర్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలో అధికారులతో కలిసి ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. దుకాణాల్లో విత్తన స్టాక్ రిజిస్టర్లు, రసీదులు, విత్తన నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు విత్తనాలు అధీకృత డీలర్ల వద్ద మాత్రమే కొనుగోలు చేయాలని, తప్పనిసరిగా రసీదులు తీసుకొని పంటకాలం పూర్తయ్యే వరకు భద్రపర్చుకోవాలని సూచించారు. బీటీ పత్తి విత్తనాలకు ప్రభుత్వ అనుమతిలేదని, ఈ విత్తనాలు అమ్మినా, సాగు చేసినా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. ఎరువుల దుకాణాదారులు ఈపాస్ ద్వారా అమ్మకాలు చేయాలని, నాసిరకం, నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు చర్యలు తీసుకుని, లైసెన్సులు రద్దు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మి, ఏవో కల్యాణచక్రవర్తి, ఎస్ఐ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

వరంగల్‌కు వేలాదిగా తరలిరావాలి

సూర్యాపేటటౌన్, మే 28 : మంద కృష్ణ మాదిగ పద్మశ్రీ అవార్డు అందుకున్న సందర్భంగా నిర్వహించే భారీ స్వాగత ర్యాలీని విజయవంతం చేయాలని ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు యాతాకుల రాజన్న అన్నారు. బుధవారం బాబు జగ్జీవన్‌రామ్ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 30 ఏండ్ల నుంచి పోరాటం చేసి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ హక్కులు, ఎస్సీ వర్గీకరణ, ప్రమోషన్ల రిజర్వేషన్లు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్టు, మహిళల ఆత్మగౌరవ రక్షణ కోసం పోరాడిన ఘనత మందకృష్ణదే అన్నారు. ఆయన చేసిన పోరాటాన్ని గుర్తించిన కేంద్రం పద్మశ్రీ పురస్కారాన్ని ప్రకటించింది. రాష్ట్రపతి చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకుని తొలిసారిగా ఆయన పుట్టిన ఓరుగల్లు గడ్డపై అడుగుపెడుతున్న సందర్భంగా ఈనెల 31న వరంగల్ జిల్లాకు వేలాదిమంది తరలిరావాలన్నారు. సమావేశంలో ముల్కలపల్లి రవి, వినయ్‌బాబు, చినశ్రీరాములు, జాన్‌విల్సన్, వీరన్న, బోడ శ్రీరాములు, బొజ్జ వెంకన్న, నవీన్, సతీశ్, భిక్షపతి, కిరణ్ పాల్గొన్నారు.

డొంకదారి సర్వే నిలిపివేత

చిలుకూరు, మే28: మండల పరిధిలోని జానకీనగర్‌లో గత కొన్ని రోజుల నుంచి వివాదంగా ఉన్న డొంకదారి భూమి సర్వేను బుధవారం కూడ నిలిపివేశారు. డొంకదారిని సర్వే చేసేందుకు సర్వే అధికారులు ముందస్తుగా రైతులకు నోటీసులు జారీ చేశారు. ఇరువర్గాలకు చెందిన రైతులు సర్వేకు వచ్చారు. డొంకభూమిని సర్వే చేసేందుకు రెవిన్యూ, సర్వే అధికారులు ఇరువర్గాల రైతులతో మాట్లాడి వాదనలు విన్నారు. ఇరువర్గాల వారి మధ్య సమన్వయం లేకపోవడంతో అధికారులు సర్వే నిలిపివేశారు. గ్రామంలో 327 సర్వే నెంబరు పట్టా భూమి అని, పట్టాదారుల అనుమతి లేకుండా సర్వే చేసి డొంకతీయలేమని చెప్పారు. రెండు వర్గాలకు ఇబ్బందులు లేకుండా మరోసారి డొంకపై విచారణ చేసి సర్వే చేస్తామని అధికారులు తెలిపారు. చిలుకూరు ఎస్ఐ రాంబాబుగౌడ్ భారీ పోలీసు బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ధ్రువకుమార్, డీఐఓ మంచ్యానాయక్, మండల సర్వేయర్ నాగార్జునరెడ్డి, ఆర్ ఐలు శ్వేత, సీతయ్య, రైతులు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు చేయూత

తిరుమలగిరి మే 28 : 2024-25 విద్యాసంవత్సరం పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన తిరుమలగిరి మండలానికి చెందిన 23 మంది యాదవ విద్యార్థినీ విద్యార్థులకు జిల్లా కేంద్రంలో శ్రీ కృష్ణ యాదవ్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో 75 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని బుధవారం ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రామ్మూర్తి యాదవ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య, డీసీఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప దీక్షా ప్రచార సమితి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

నేరేడుచర్ల, మే 28 : అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి ఆధ్వర్యంలో బుధవారం మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ఎస్ఐ రవీందర్‌నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి రాష్ట్ర సభ్యులు చిన్నపల్లి శ్రీను గురుస్వామి మాట్లాడుతూ ప్రతినెలా అయ్యప్ప స్వామి జన్మ నక్షత్రం అయిన ఉత్తర నక్షత్రం సందర్భంగా సూర్యాపేట జిల్లాలోని గురుస్వాములు అందరూ కలిసి మజ్జిగ, అన్నదానం, పడిపూజా తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ ధర్మకర్త కొణతం కృష్ణారెడ్డి, గురుస్వామి చిట్యాల శ్రీనుతో పాటు గానుగబండ వెంకటేశ్వర్లు, తురక వెంకటేశ్వర్లు, యడవల్లి సత్యనారాయణ రెడ్డి, కృష్ణ, సైదులు, వెంకటరెడ్డి, మోహన్‌రావు, సురేశ్ తదితరులు ఉన్నారు.

జీలుగ విత్తనాలు పంపిణీ చేస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు, పీఏసీఎస్ చైర్మన్ రామచంద్రయ్య

జీలుగ విత్తనాల పంపిణీ

మఠంపల్లి, మే 28 : రైతులు జీలుగు విత్తనాలు సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ జువ్వాజి రామచంద్రయ్య అన్నారు. బుధవారం మఠంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సబ్సిడీపై జీలుగు విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సంవత్సరం రైతులకు నాణ్యమైన విత్తనాలతో పాటు ఎరువులు అందుబాటులో ఉంచేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. రైతులు సహకార సంఘాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ బాబూనాయక్, మండల వ్యవసాయాధికారి శ్రీనివాస్, ఏడీఏ రమావత్ రవినాయక్, డీసీసీబీ డైరెక్టర్ కొమ్ము కరుణ సైదులు, ఏఈవో శ్రావ్య, సంఘం సీఈవో బత్తుల తిరుపతయ్య, రైతులు, సంఘం సిబ్బంది పాల్గొన్నారు.

స్వామికి పూజలు చేస్తున్న మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

కంఠ మహేశ్వరస్వామిని దర్శించుకున్న మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి

ఆత్మకూర్.ఎస్, మే 28 : మండల కేంద్రంలోని శ్రీ కంఠ మహేశ్వరస్వామి దేవాలయాన్ని మాజీ మంత్రి, స్థానిక శాసనసభ్యుడు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి బుధవారం దర్శించుకుని ప్రత్య